# చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు

**విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**
**: పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా**

**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో చైనా మంజా అమ్మకాలపై పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు ప్రజల ప్రాణభద్రతే లక్ష్యంగా చైనా మంజా విక్రయాలు, నిల్వలు, రవాణాపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మార్కెట్లు, దుకాణాలు, గోదాములు, రోడ్లపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. చైనా మంజా వల్ల ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నాయని, గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ముందస్తు చర్యలుగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. చైనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా లేదా వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మంజాను వినియోగించకుండా ఉండాలని, తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని పోలీసులు సూచించారు. ఎక్కడైనా చైనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పోలీసులు తెలిపారు.



## ప్రమాదకర విద్యుత్ స్తంభం తొలగింపు

**టీఎస్ఎన్‌పీడీసీఎల్ అధికారులకు మడిపెల్లి మల్లేష్ కృతజ్ఞతలు**

**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ నుంచి బొద్రాయికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించిన టీఎస్ఎన్‌పీడీసీఎల్ అధికారులకు ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ లైన్ కిందకు వాలిపోయిన స్తంభం కారణంగా అటుగా వెళ్లే స్కూల్ బస్సులకు ప్రమాదం పొంచి ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లగానే టీఎస్ఎన్‌పీడీసీఎల్ అధికారులు వెంటనే స్పందించారని తెలిపారు. శుక్రవారం రోజున ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చి సమస్యను పరిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించిన టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏఈ, ఫోర్‌మన్, లైన్ ఇన్‌స్పెక్టర్ రవి, లైన్‌మెన్ పూర్ణచందర్, లక్ష్మణ్, చందర్, హరీష్, ఎండి షరీఫ్‌లకు కాలనీ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ మార్కెట్ యాడ్ లో రైతులకు సంబంధించిన యంత్రాలను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆమనగల్ మార్కెట్ యార్డ్ లో రైతుల పనిముట్లు యంత్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న బీటీ రోడ్డకు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లింగారావుపల్లి వయా తలకొండపల్లి లింకు రోడ్డు గత ఏడాది వర్ష కాలంలో కురిసిన బరీ వర్షాలకు పూర్తిగా రోడ్డు గుంతల మయంగా మారింది మొత్తం కంకర రాళ్లు బయటికి తేలి ఉండడంతో ప్రయాణికులకు అలాగే వ్యవసాయ దారులకు ఇబ్బందికరంగా ఉండడంతో ఈ విషయాన్ని లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి గ్రామ ప్రజలు తీసుకు పోవడం జరిగింది. వెంటనే స్పందించి దాదాపు 4 కిలోమీటర్ల పొడవున రోడ్డు కు మొరంతో మరమత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరి వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు టేకురు శివలింగం, మల్లెమొగల రాజేష్, టేకూరి సుమన్, జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సింగరెడ్డి ఎలమందరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎలమందరెడ్డి, భాస్కర్, రబ్బానీ, అంజయ్య, జంగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# అందరం ఐక్యంగా పని చేద్దాం

**– ఎమ్మెల్యే మెగా రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** కాంగ్రెస్ పార్టీలో పాతకొత్త అనే తేడా లేకుండా అందరం ఐక్యంగా పనిచేసి పార్టీని మరింత పటిష్టం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఆర్‌జీ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్సిపాలిటీ 33 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండానే అజెండాగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వనపర్తి పట్టణంలో ఇప్పటివరకు సుమారు రూ.100 కోట్ల




అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పార్టీ బీ–ఫారం పొందిన అభ్యర్థుల గెలుపు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని, వర్గపోరులకు తావివ్వొద్దని వారు సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రంగవల్లిపతంగుల పోటీలతో విద్యార్థుల్లో ఉత్సాహం**


**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని గాంధీనగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పోషక మహిళామణులకు రంగవల్లి పోటీలు, బాలురకు పతంగుల పోటీలు ఏర్పాటు చేసి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. హరిదాసు వేషధారణలో విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ వేషధారణలతో వేడుకలకు శోభ చేకూర్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రకృతితో ముడిపడిన పండుగని తెలిపారు. రైతులు తమ పంట చేతికి వచ్చిన ఆనందంలో నేలతల్లి, ప్రకృతి, సూర్యభగవానునికి కృతజ్ఞతలు తెలిపే పండుగ ఇదని అన్నారు. పండుగలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతిగా పిలుస్తారని, భోగిసంక్రాంతికనుమ మూడు రోజులు విశిష్టమైనవని వివరించారు. కనుమ రోజున పాడిపంటలకు ఆధారమైన పశువులను సత్కరించడం మన సంప్రదాయంలోని గొప్పతనమని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోషకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

# అసైన్ భూములపై అసైన్‌కే పూర్తి హక్కులు కల్పించాలి

**కడునిరుపేదల చేతిలోనే అసైన్ భూములు ఉండాలి**

**సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):** తెలంగాణ రాష్ట్రంలో కడునిరుపేదల జీవనాధారంగా ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్ భూములు అసలు లబ్ధిదారుల చేతిలోనే ఉండాలి అని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు. అసైన్ భూములపై పూర్తి హక్కులు అసైన్‌కే కల్పించే దిశగా ప్రభుత్వం స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రోహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) చట్టం1977 ప్రకారం పేదలకు ఇచ్చిన అసైన్ భూములను అమ్మడం, కొనడం, బదిలీ చేయడం, రిజిస్ట్రేషన్ చేయడం పూర్తిగా చట్ట విరుద్ధం అని ఆయన గుర్తుచేశారు. అసైన్ భూమిని పొందిన లబ్ధిదారు మరణిస్తే, ఆ భూమి వారి చట్టబద్ధమైన వారసులకు మాత్రమే సంక్రమిస్తుందని, ఇతరులకు ఎలాంటి హక్కులు ఉండవని చట్టం స్పష్టంగా చెబుతోందన్నారు. ఇటీవల అసైన్ భూములను క్రమబద్ధీకరించి లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుండటం స్వాగతయోగ్యమేనని, అయితే ఈ ప్రక్రియలో అసలు లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా అత్యంత జాగ్రత్త వహించాలి అని డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ముఖ్యంగా 2017 కటాఫ్ తేదీ పేరుతో అసైన్ భూములను దూరం చేసే ప్రయత్నాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. 2017 కటాఫ్ తేదీని సవాల్ చేస్తూ అసైన్ భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి అప్పగించాలని కోరుతూ గతంలో తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన తెలిపారు.



అసైన్ భూముల బదిలీలు చట్ట విరుద్ధమని హైకోర్టు కూడా స్పష్టంగా పేర్కొందని గుర్తు చేశారు. అసైన్ భూములు భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతికి వెళ్లకుండా, నిజమైన పేదల చేతిలోనే ఉండేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి లేని పేదలకు జీవనాధారం కల్పించాలనే ఉద్దేశంతో ఇచ్చిన అసైన్ భూములు సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలవాలని డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** శుక్రవారం వనపర్తి పట్టణం మర్రికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, మంచి నూనే, కూరగాయల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులకు ఆహార పదార్థాల నాణ్యత, గడువు పరిలనకు పెట్టీ రిజిస్టరులో విద్యార్థుల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్ భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యాలయాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, పాఠశాల ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో... వైద్య ఖర్చులకు 1,20,200 ఆర్థిక సహాయం అందజేత



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన కొంతం చందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా.. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 1,20,200 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ చేతుల మీదుగా కొంతం చందు తల్లి కొంతం వనిత కు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహకారానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కొంతం చందు తల్లి కొంతం వనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్రదాత మామిడి రాయలింగు సేవలు చిరస్మరణీయం

**ఘనంగా సంస్మరణ సభ..**
**నేత్రదానం మానవతకు ప్రతీకగా కొనియాడిన వక్తలు**




**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** నేత్రదానం మానవతకు నిలువెత్తు నిదర్శనమని, తన మరణానంతరం ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత దివంగత మామిడి రాయలింగు సమాజానికి ఆదర్శప్రాయుడని వక్తలు కొనియాడారు. సాక్షి దినపత్రిక, సాక్షి టీవీ రిపోర్టర్లు మామిడి కుమారస్వామి, మామిడి సత్యనారాయణ గార్ల పితృమూర్తి అయిన మామిడి రాయలింగు నేత్రదాత సంస్మరణ సభ శుక్రవారం ఎన్టిపిసి సాలేపల్లెలో ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. సభ ప్రారంభంలో రాయలింగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మనిషి జీవితం ముగిసినా నేత్రదానం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం కలుగుతుందని తెలిపారు. రాయలింగు గారి కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ మహత్తర నిర్ణయం సమాజంలో సేవా భావనను పెంపొందించడమే కాకుండా, మరెంతో మందికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజ హితం కోరి నేత్రదానం చేసిన రాయలింగు గారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందిని నేత్రదానానికి ముందుకు వచ్చేలా చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్, ఆయన సతీమణి దుర్గం ప్రమీల నగేష్ హాజరై మృతుని చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంస్మరణ సభలో జర్నలిస్టులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు లక్ష్మి, కుమారస్వామికరుణ, సత్యనారాయణశ్రీలత, రేణుకరాజయ్యతో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని మామిడి రాయలింగు గారి సేవలను స్మరించుకున్నారు.

## ఖనిలో చైనా మాంజా విక్రయాలపై పోలీసుల తనిఖీలు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖనిలో వన్ టౌన్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. శుక్రవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో పతంగులు (గాలిపటాలు) విక్రయించే దుకాణాలలో విస్తృతంగా తనిఖీలు చేశారు. చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల చిన్నారులకు, వాహనదారులు పక్షులకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. చైనా మాంజా విక్రయం,నిల్వ వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ రమేష్,అనూష తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత**

**: ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్**




**అగ్నిధారన్యూస్ ,(రామగుండం):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, రంగంపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్సపై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడంతో పాటు, తమ తల్లిదండ్రులు కూడా హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్‌బెల్ట్ కట్టుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు తీవ్ర ప్రమాదమని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నియమాలను క్రమంగా పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ శాఖ ద్వారా రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక పత్రాలు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, వాహన సంబంధిత పత్రాలు సక్రమంగా ఉంచుకుంటామని హామీ ఇస్తూ అండర్‌టేకింగ్ పత్రాన్ని సమర్పించాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ సహదేవ్ సింగ్, పాఠశాల ప్రిన్సిపాల్ మణిదీప్తి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జూనియర్ కళాశాల మైదానంలో సభ నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**అగ్ని ధార న్యూస్ (రామగుండం):** రామగుండంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 11న నిర్వహించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి రామగుండం నగరంలో మంత్రుల పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలోని హెలిప్యాడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న సభ ఏర్పాట్లు, గోదావరిఖని సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లను సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామగుండం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్‌రూం ఇండ్లను రాష్ట్ర మంత్రులు జనవరి 11న ప్రారంభిస్తారని తెలిపారు. మంత్రుల టూర్ షెడ్యూల్ త్వరలో ఖరారు కానుందని పేర్కొన్నారు. అదే రోజు గోదావరిఖని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో 633 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు, 479 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 576 మంది నిరుపేదలకు ఇంటి స్థల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటనకు అనుగుణంగా హెలిప్యాడ్ వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేయాలని, జూనియర్ కళాశాలలో జరిగే సభకు అవసరమైన బ్యారికేడ్లు, సౌండ్ సిస్టం, స్టేజ్, తాగునీరు తదితర సౌకర్యాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మంత్రుల చేతుల మీదుగా పట్టాలు, మంజూరు పత్రాలు అందుకునే లబ్ధిదారుల పూర్తి వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం గోదావరిఖని సమ్మక్కసారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాట్లు సమర్థంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీపీ రామ్‌రెడ్డి, ఆర్డీఓ గంగయ్య, ఏసీపీ రమేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో**

**డీసీపీ బి.రామ్‌రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** గంజాయి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా డీసీపీ బి. రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు మాదక ద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో చైతన్యం పెంచే ఉద్దేశంతో రామగుండం ఎన్టీ కాలనీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీసీపీతో పాటు గోదావరిఖని ఏసీపీలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతాయని తెలిపారు. గంజాయి సాగు, వినియోగం, రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణా, అక్రమ వ్యాపారంపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యవసరమని స్పష్టం చేశారు. అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు డీసీపీ పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, ఎన్నికల నియమావళి ప్రకారం వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియను భంగం చేసే అక్రమ కార్యకలాపాలు, వ్యక్తిగత దూషణలు, హింసాత్మక చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంలో ఇతరుల హక్కులకు భంగం కలగకుండా గౌరవించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరి కదలికలపై పోలీసుల నిఘా ఉంటుందని డీసీపీ తెలిపారు. ప్రజల భద్రతతో పాటు శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కాకి సత్యమ్మ కూతురు కాకి మైసమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం రాంపూర్ సర్పంచ్ మరియు మోహన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు మరియు రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ 2000 మొత్తం 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య, వార్డు సభ్యులు సప్పిడి సునీత, పెరుమాళ్ళ నరేష్, కాకి రాము, దురుబాయి లాలమ్మ జంగయ్య, యువకులు సలీం కాకి యాదయ్య, శంకర్, శ్రీను,శ్రీశైలం, రొయ్యల చిన్నయ్య,జంగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాలు మండల కేంద్రంలోనీ చట్ల జ్యోతి నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమనగల్, కడ్తాల మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ సహకారంతో చాట్ల జ్యోతి కి 5 కింటల సికులు 30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో, భారతమ్మ నరసింహ గౌడ్,చరి కొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు లాల్ కోట జంగయ్య, పార్టీ వైస్ చైర్మన్ సాబేర్,వార్డ్ సభ్యులు జంగమ్మ రాములు, మెడ నరసింహ,అంజి నాయక్, మెడ నరసింహ,తది తరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్ నీ కలిసిన కాంగ్రెస్ నాయకుడు గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాద్ లోని అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మి నారాయణనీ ఆయన కార్యాలయంలో మర్యాదగా పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి మిత్ర మండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అసిఫ్ అలి మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,

## మేడారం జాతరలో నేతకాని సామాజిక వర్గానికి న్యాయం చేయాలి

**సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ ,(ములుగు):** తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్కసారక్క మహాజాతర సందర్భంగా, ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న నేతకాని సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని తక్షణమే సరిదిద్దాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. గోదావరి పరవాక ప్రాంతంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలతో కలిసి జీవిస్తున్న నేతకాని సామాజిక వర్గం, కాకతీయుల కాలం నుంచే ఈ ప్రాంత సామాజికసాంస్కృతిక జీవితంలో భాగమై ఉందని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ, 1/70 చట్టం వంటి నిబంధనల పేరుతో ఈ వర్గాన్ని పక్కన పెట్టడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. రిజర్వేషన్ లేకపోవడం, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకపోవడం వల్ల ఈ వర్గం తరతరాలుగా వెనుకబడి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో పుట్టి, స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొన్న సామాజిక వర్గాన్ని నేడు వలసదారులుగా చూస్తున్న పరిస్థితి బాధాకరమన్నారు. ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి అవకాశాలు కల్పిస్తుండగా, ఈ నేల బిడ్డలైన తమకు రిజర్వేషన్ ఎందుకు లేదని ప్రశ్నించారు. ఓట్లు అడిగే నాయకులు ఉన్నా, అసెంబ్లీలో తమ హక్కుల కోసం మాట్లాడే ప్రతినిధులు లేరని విమర్శించారు. మేడారం జాతర చరిత్రను పరిశీలిస్తే, సమ్మక్కసారక్క తల్లులకు సారెచీర సమర్పించే సంప్రదాయం గతంలో వెంకటాపురం మండలం అడవిరంగాపూర్ ప్రాంతానికి చెందిన నేతకాని సామాజిక వర్గం నుంచే కొనసాగిందని డా. మార్షల్ నగేష్ గుర్తు చేశారు. ఆ చారిత్రక సత్యాన్ని విస్మరించి నేడు తమను జాతర నిర్వహణ నుంచి దూరం చేయడం అన్యాయమన్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసి మేధావులు, జాతర నిర్వహణ బాధ్యతలు వహిస్తున్న పెద్దలు స్పందించి, నేతకాని సామాజిక వర్గానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మేడారం జాతరలో సమ్మక్కసారక్క తల్లులకు నేతకాని సామాజిక వర్గం తరఫున సమర్పించే సారెచీరను అధికారికంగా స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే జాతర పాలక మండలిలో ఈ వర్గానికి తగిన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. సమ్మక్కసారక్క తల్లుల ఆశీస్సులతో, ఆదివాసి సమాజం తో కలిసి న్యాయపోరాటం కొనసాగుతుందని డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీ కలిసిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నీ హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులకు అండగా ఉండాలని సూచించారు.

## ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ఎస్ఐ మాధవరెడ్డి,గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో నాగర్ కర్నూల్ ఎస్పీ సంగ్రామ్ సింగ్ జిపాటిల్ ఆదేశాల మేరకు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత గురించి, సైబర్ నేరాల గురించి, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాల గురించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ మాధవరెడ్డి, సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ నిజాముద్దీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారి భావిషతుని కాపాడుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఎక్సైజ్ ప్రొహిబిషనరీ ఎస్సై వివేక్ , ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రమణ, మరియు వార్డ్ సభ్యులు కిషోర్,మాజీ వార్డు సభ్యులు యువజన సంఘం సభ్యులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

